www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 2 ఆగస్టు 2023

ద్విచక్ర వాహనంలో వీధిలైట్లను పరిశీలిస్తున్న నగర కమిషనర్

వీధిలైట్లను పరిశీలించిన నగర కమిషనర్

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: ఎల్ఈడి పేరుతో నగర పాలక సంస్థలు ఏర్పాటు చేసిన ఎల్ఈడి బల్బుల తో చీకటి కమ్ముకుంది. ఈ మేరకు మంగళవారం నగర కమిషనర్ అరుణ 42 వ డివిజన్ వన్ ఇయర్ బ్లాక్ పరిధి లో వీధిలైట్లను పరిశీలించారు. ద్విచక్ర వాహనంలో నగర కమిషనర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది ఎల్ఈడి బల్బుల వెలుగులను పరిశీలించి వీటి స్థానంలో కొత్త బల్బులు ఏర్పాటు ఏర్పాటు చేయనున్నట్టు నగర కమిషనర్ తెలిపారు.

మంత్రి పెద్దిరెడ్డిది రూ.35వేల కోట్ల కుంభకోణం

కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారించాలి
హోంమంత్రి అమిత్‌షాకు రామచంద్రయాదవ్ ఫిర్యాదు

ప్రజాశక్తి - పుంగనూరు: మంత్రి పెద్దిరెడ్డి నాలుగేళ్లలో భారీగా అక్రమార్జన చేశారని, ఈడీ, సీబీఐతో సమగ్ర దర్యాప్తు చేయించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను బోడే రామచంద్రయాదవ్ కోరారు. అవినీతి కక్కింది, పేదలకు పంచడమే భారత చైతన్య యువజన పార్టీ లక్ష్యమని అన్నారు. సూట్‌కేసు కంపెనీలు, భూకబ్జాలు, బినామీపేరిట ఆస్తులు కొల్లగొట్టడం, ప్రాజెక్టుల కమీషన్లు, ఖాతాలను తారుమారు చేయడం, లిక్కర్‌స్కామ్‌లు ఇలా అనేక ఆర్థిక నేరాల్లో మంత్రి పెద్దిరెడ్డి ఆరితేరిపోయారన్నారు. కేంద్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థలతో సమగ్రంగా దర్యాప్తు చేయించాలని కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కలిసి ఫిర్యాదు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బంధువులు, కుటుంబసభ్యులు మొత్తం 17 మంది డైరెక్టర్ల పేరిట 61 కంపెనీలు ఉన్నాయన్నారు. ఇవన్నీ మరో 50 కంపెనీలతో లింక్ అయ్యాయన్నారు. వీటిద్వారా 35వేల కోట్ల మేర దోచుకున్నారని విమర్శించారు. 2019 మార్చి నాటికి 11 కోట్ల లావాదేవీలున్న ఓ కంపెనీ 2022, మార్చి నాటికి 769 కోట్ల లావాదేవీలకు ఎలా చేరిందన్నారు. ఈ కంపెనీలకు సంబంధించి కోర్టు ధిక్కారం, చెక్‌బౌన్స్‌లతో సహా మొత్తం 165 కోర్టు కేసులు ఉన్నాయన్నారు. పైన పేర్కొన్న మార్గాలే కాకుండా ఎర్రచందనం స్మగ్లింగ్, లిక్కర్ స్కామ్‌లు, అక్రమ మార్గాల్లో కాంట్రాక్టులు పొందడం, నిబంధనలు పాటించకపోవడం, ఖనిజ సంపదను అక్రమంగా దోచుకోవడం ద్వారా వేలాది కోట్లు కొల్లగొట్టారన్నారు. ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి అతన్ని అనర్హుడిగా ప్రకటించేలా న్యాయ పోరాటం చేస్తామన్నారు.

చంద్రబాబుది 'ఏడుపు యాత్ర' : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబు ఏడుపుయాత్ర, కుప్పంలో చర్చకు తమ పార్టీ సిద్ధమని రాష్ట్ర అటవీ ఇంధన, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు. 14 ఏళ్ల సిఎం ఉండి సొంత నియోజకవర్గానికి నీరు ఇవ్వలేకపోయిన అసమర్థుడు చంద్రబాబని ఎద్దేవా చేశారు. తిరుపతి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు రాయలసీమ కోసం అంటూ చేసేది 'ఏడుపు యాత్ర' మాత్రమేనన్నారు. చంద్రబాబు ఏం చేశారో, వైఎస్ జగన్ ఏం చేశారో కుప్పంలోనే చర్చిద్దామని ఆహ్వానించారు. గండికోట ద్వారా పుంగనూరు, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లికి నీరు అందించేందుకు వైఎస్ జగన్ ఆవులపల్లి, నేతిగుంట్లపల్లి, ముదివేడు ప్రాజెక్టులు నిర్మిస్తుంటే చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. కుప్పం బ్రాంచి కెనాల్‌నూ కమీషన్ల కక్కుర్తితో పూర్తి చేయలేదని విమర్శించారు. 200 కోట్ల అంచనా వ్యయాన్ని 440 కోట్లకు పెంచి సిఎం రమేష్‌కు పనులు కట్టబెట్టిందెవరని చంద్రబాబు ని ప్రశ్నించారు. సిఎం రమేష్ ఇపుడు బిజెపిలో ఉన్నారన్నారు. గాలేరు-నగరి ప్రాజెక్టుకు 1995 నుంచి 2004 వరకూ చంద్రబాబు ఖర్చు చేసింది అక్షరాలా 17.52 కోట్లు మాత్రమేనని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 4,283.08 కోట్లు ఖర్చు చేశారన్నారు.

పాలసేకరణలో మొదటి స్థానం

చిత్తూరు జిల్లాదే కావాలి

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

జగనన్న పాల వెల్లువ సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జగనన్న పాల వెల్లువ ద్వారా పాలసేకరణలో రాష్ట్రం లోనే చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉండేలా పనిచే యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పశుసంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, డిఆర్‌డిఎ పిడి తులసి, డిసిఒ బ్రహ్మానంద రెడ్డి, డీడీఓ రవిచంద్రన్, లిడ్ బ్యాంక్ మేనేజర్ ఏ.హరీష్, అమూల్ డెయిరీ మేనేజర్ లక్ష్మి కాంత్‌తో కలిసి స్థానిక పశు సంవర్ధక శాఖ ఉప సంచాల కులు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ, చిత్తూరు జిల్లా నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ సౌజన్యంతో జిల్లాలోని పశుసంవర్ధక శాఖ డీడీలు, ఏడీలతో నిర్వహించిన సెమినార్, జిల్లా సమీక్ష సమావేశంలో ము ఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జగన న్న పాల వెల్లువ ద్వారా పాల సేకరణలో రాష్ట్రంలోనే చిత్తూరు జిలా ్లను మొదటి స్థానంలో ఉండేలా మండల టీమ్ అయిన పశుసంవర్ధక శాఖ, ఎంపీడీఓ, సహకార శాఖ, సచివాలయ సెక్రటరీ, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్లు పని చేయాలన్నారు. పాడి పరిశ్రమపై ఆధారపడి ఉన్న పాడి రైతులకు పాలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమూల్ డెయిరీతో ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఎక్కువ శాతం మంది పాడి రైతుల పాలు ఈ డెయిరీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. జెడి మాట్లాడుతూ జిల్లా మొదటి విడతలో వి.కోట, రామ కుప్పం, శాంతిపురం మండ లాలలో 101 సెంటర్లలో పాల సేకరణ జరుగుతుందని తెలిపారు. రెండవ విడతలో 9 మండలాలలో 300 గ్రామాల లో పాల సేకరణ కు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్ర మంలో డిఆర్‌డిఏ పిడి, జిల్లా డెయిరీ డైరీ డెవలప్మెంట్ అధికారి, డిసిఒ, అమూల్ సంస్థ మేనేజర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసంగిం చారు. కార్యక్రమంలో జిల్లాలోని 31 మండలాలకు సంబంధించిన పశుసంవర్ధక శాఖ డీడీలు, ఏడీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ అవసరాల మేరకే భూ సేకరణ

ప్రభుత్వాలు ప్రజల అవసరాల మేరకు వివిధ కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందని, ఆ కార్యక్రమాల అమలు కోసం భూ సేకరణ చేయడం అధికారుల బాధ్యతని, ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వానికి నివేదిస్తామని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిరుపతి హైవేకి సంబంధించి చంద్రగిరి మండలం, పనపాకం గ్రామానికి సంబంధించిన రైతులు, ప్రజలతో జాయింట్ కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఆరు లైన్ల రహదారికి సంబంధించి భూ సేకరణ దాదాపుగా పూర్తి అయిందని, పనపాకం వద్ద మాత్రమే పెండింగ్‌లో ఉందని ప్రభుత్వ నిర్ణయించిన మేరకు పరిహారం తీసుకోకపోవడం జరిగిందని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే చెప్పిన యెడల ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పలువురు నుంచి వ్యవసాయ భూములు ఇతర ఆవాస ప్రాంతా లను కోల్పోతున్న వారి నుంచి వారి ఫిర్యాదులను స్వీకరించారు.

ఓటర్ల నమోదు పారదర్శకంగా నిర్వహించాలి: డిఆర్‌ఓ

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిఆర్‌ఓ రాజశేఖర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రభుత్వం రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైన బాధ్యతలు ఇవ్వడం జరిగిందని ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యం తగదని జిల్లా రెవెన్యూ అధికారి యన్. రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, రీ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి తప్పనిసరిగా ఓటర్ల నమోదు లేదా తీసివేతలు లేదా మార్పులు చేర్పులు కార్యక్రమం బాధ్యతాయుతంగా చేపట్టాలని, ఎటి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులకు తావు లేకుండా చూడాలని అన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం తగదు అని ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, అదే విధంగా పిటిషన్ వేయాల్సి ఉంటే సకాలంలో వేసి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి తహశీల్దార్లకు ఆదేశాలు. అసైన్మెంట్ పట్టాలకు సంబంధించి జిల్లాలో గుర్తించిన భూముకు సంబంధించి అన్ని రికార్డులు నిర్వహణ పూర్తి చేయాలని, సుమారు 1100 ఎకరాలకు సంబంధించి అభ్యంతరాలకు ఇచ్చే విధంగా చేయాలని అన్నారు. 22 ఏ కింద వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఎన్ ఐసి కన్వర్షన్‌కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. రెగ్యులరైజేషన్ ఆఫ్ అన్ ఆథరైజ్డ్ నిర్మాణాలకు సంబంధించి వచ్చిన కేసులు పరిష్కరించాలని అన్నారు. సాదా బైనామా కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్క రించాలని, స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ గౌస్ భాషా, ఎస్‌డిసిలు పర్వీన్, చంద్రశేఖర నాయుడు, తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పద్మజ, మురళి, వాసుదేవన్ పాల్గొన్నారు.

నేడు పౌరసరఫరాల శాఖ మంత్రి రాక

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కరుమూరి వెంకట నాగేశ్వరరావు, బుధవారం చిత్తూరు జిల్లా లో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి బుధవారం ఉదయం బెంగళూరు నుండి రోడ్డు మార్గాన ఉద యం 9 గంటలకు పుంగనూరు చేరుకొని, స్థానికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలలో పాల్గొని అనంతరం ఉదయం 11 గంటలకు పుంగనూరు నుండి రోడ్డు మార్గాన తిరుపతికి వెళతారని ఆయన తెలిపారు.

జడ్పీ విభాగాల తనిఖీ

జిల్లా పరిషత్ కార్యాలయంలోని విభాగాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా పరిషత్‌లోని అన్ని విభాగాలను మంగళవారం జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, సిఇఒ ప్రభాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. రోజువారీగా కేటాయించిన విధులు, పనులలో సాధించిన పురోగతిని, క్లియర్ చేసిన ఫైల్స్ వివరాలను అంద జేయాలని వారు సిబ్బందిని ఆదేశించారు. విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిని మందలించారు. విధి నిర్వహణలో అ లసత్వం ప్రదర్శిస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరిం చారు. రొంపిచర్ల జడ్పీటీసీ రెడ్డీశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

జీవో 549 ప్రకారం వేతనాలు చెల్లించాలి

ఏసీఎల్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అపోలో అసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, సెక్యూటీ సిబ్బందికి జీవో 549 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి నాయకులు కోరారు. మం గళవారం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూతోట ప్రకాష్ మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లకు ప్రభుత్వ జీవో 549 ప్రకారం కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వేతనాలు పెంచి ఇస్తుంటే చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ ,సూపర్వైజర్లకు జీవో ప్రకారం చెల్లించకపోవడం చాలా అన్యాయం అన్నారు. ప్రతి కార్మికున్నికి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డు, మం జూరు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చిత్తూరులోని చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఓంకార్‌కు వినతి పత్రం అందించారు.

ఘనంగా పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు రూరల్ మండలం చెరువు ముందర ఊరు గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ అడ్డగుట్ట వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పౌర్ణమి వేడుకలు ఘ నంగా జరిగాయి. ఇందులో భాగంగా స్వామి వారికి ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం స్వామివారిని దర్శించుకున్న భక్తులకి అన్నదానం నిర్వహించా మని ఆలయ ధర్మకర్త మురగయ్య తెలిపారు. పౌర్ణమి రోజున శ్రీ అడ్డగుట్ట వీరాంజనేయ స్వామి దర్శించిన కోరిన కోరికలు, సంతాన తాప్తి నెరవేర్థాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఈ ఆలయానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తుంటారని ధర్మకర్త మురగయ్య తెలిపారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: అడిషనల్ ఎస్పీ

మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాబోయే ఎన్నికలకు ఇప్పటి నుండే మనమందరం సన్నద్ధం కావాలని, ఎన్నికల నేపథ్యంలో పబ్లిక్ మీటింగ్స్, బందోబుస్తులు వంటివి నిర్వహించాలని మాక్ డ్రిల్ లో అందరూ మనసు పెట్టి చేసి, పోలీస్ డిపార్టుమెంటు కు మంచి పేరు తీసుకోని రావాలని ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఆర్మ్ రిజర్వు ఆఫీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మనం ఎటువంటి పరిస్థితి ఎదురైనా, దానిని ఎదుర్కొనేలా ఉండాలన్నారు. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో తమ విధులతో పాటుగా ముఖ్యమంత్రి బందోబస్తులు, బందోబుస్తులు, పబ్లిక్ మీటింగ్స్ కూడా ముఖ్యమని అందులో కూడా విధి నిర్వహణ చాలా శ్రద్ధగా నిర్వర్తించాలని తెలిపారు. మొదటగా చిత్తూరు సబ్-డివిజన్ పోలీసులకు నిర్వహించి తర్వాత మిగిలిన సబ్-డివిజన్ పోలీసులకు కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రి బందోబస్తులు, బందోబుస్తులు, పబ్లిక్ మీటింగ్స్ కు వెళ్ళినప్పుడు సిబ్బంది అందరూ వారి అధికారుల మాటలను తూచా తప్పకుండా పాటించి విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని తెలిపారు. ప్రజలతో మమేకమై ఉండేది సివిల్ పోలీసులని పబ్లిక్ మీటింగ్స్ లేదా ఇతర బందోబుస్తులో ముఖ్యపాత్ర వహించేది మీరేనని అశాంఘిక శక్తులను ముందుగా పసిగట్టి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులకు తెలియజేస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు అధికారులు పబ్లిక్ మీటింగ్స్ లేదా బందోబుస్తుకు వెళ్ళే తమ సిబ్బందికి తప్పనిసరిగా బ్రీఫింగ్ చేసి పంపాలని, వారి పనితీరును గమనించి ఉద్యోగం అనంతరం వారికి డి-బ్రీఫింగ్ నిర్వహించి వారు ఏవైనా తప్పులు చేసారా అనే దాని పై వారికి వివరించి మరలా ఆ తప్పు పునరావృతం అవ్వకుండా చూడాలని తెలిపారు. మాక్ డ్రిల్ సందర్భంగా పబ్లిక్ మీటింగ్స్ లేదా ఇతర బందోబుస్తు సమయంలో ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చినప్పుడు వారిని ఏ విధంగా ఎదుర్కోవాలి, అల్లరులు చేసే వారిని మీటింగ్స్ కు ఏ విధమైన భంగం కలగకుండా వారిని ఎలా అదుపులోకి తీసుకోవాలి అనే దాని పై అధికారులు మరియు సిబ్బందికి అవగాహన కల్పించే విధంగా మోక్ డ్రిల్ నిర్వహించారు. డ్రిల్ అనంతరం అధికారులు మరియు సిబ్బంది అందరు చాల బాగా చేసారని ప్రశంసిస్తూ ఇదే విధంగా వారికి కేటాయించిన ఉద్యోగ బాధ్యతను నిర్వర్తించాలని మరియు రాబోవు ఎన్నికలకు సిద్దంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ హితవు పలికారు. కార్యక్రమంలో చిత్తూరు డీఎస్పీ శ్రీనివాస మూర్తి, ఏఆర్ డీఎస్పీ మురళీధర్, పట్టణ ఇన్స్పెక్టర్లు విశ్వనాథ రెడ్డి, మద్దయ్యచారి, ఆర్ఐ లు నీలకంటేశ్వర రెడ్డి, మధు, పట్టణ ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



గల్లా అరుణకుమారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కరకంబాడీలోని తన స్వగహంలో మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గల్లా అరుణ కుమారిని దుశ్శాలువా, గజమాలతో సత్కరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వివిధ గుడులనుంచి వచ్చిన వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేస్తూ ఆశీర్వచనాలు అందించారు మరియు ప్రతి ఒక్కరూ అభిమానులు ఉత్సాహంగా పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఇందులో కుటుంబ సభ్యులు, గల్లా అభిమానులు, బడి సుధా యాదవ్, రాజగోపాల్ ,పులివర్తి నాని, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ, పూతలపట్టు తెలుగుదేశం ఇంచార్జ్ మురళి, గంగాధర్ నెల్లూరు చిట్టిబాబు, చిత్తూరు టీడీపీ నాయకులు వసంత కుమార్, ఉకా విజయ్ కుమార్, నరసింహ యాదవ్, చిత్తూరు జిల్లా, తిరుపతి జిల్లా, గుంటూరు జిల్లా, రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన తెలుగు దేశం నాయకులు, గల్లా అభిమానులు మరియు వివిధ పార్టీల కార్యకర్తలు సమీప గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

గ్రామాల్లో అమర్‌నాథ్ రెడ్డికి సంఘీభావం తెలియజేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-వి.కోట: ప్రజలందరి సహకారంతో మళ్లీ చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడితేనే అభివద్ధి సాధ్యప డుతుందని మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్ర మంలో భాగంగా 5వ రోజు మండల పరిధిలోని ఓగు గ్రామపంచాయతీలోని గ్రామాల్లో వారు విస్తతంగా పర్యటించారు. గ్రామ గ్రామాన ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రజలబాధలను సమస్యలను తెలుసుకుంటూ, వారికి భరోసా కల్పిస్తూ పర్యటనను కొనసాగించారు. అధికార పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు మాజీ మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సదుద్దేశంతో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన హంద్రీనీవా కాలువ పనులను ప్రస్తుత పాలకులు విస్మరించడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుతో సహా అన్ని రిజర్వాయర్ పనులను పూర్తిగా వైసీపీ ప్రభుత్వం విస్మరిచ్చిందన్నారు. పెట్టుబడిదారులను రాష్ట్రం విడిచి వెళ్లే విధంగా చర్యలు చేపట్టడం తో ఇతర రాష్ట్రాలకు పెట్టుబడులు తరలి వెళ్లాయన్నారు. ఇసుక అక్రమ రవాణా పై ఉన్న శ్రద్ధ అన్ని వస్తువుల ధరల పెరుగుదలను నివారించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. పలమనేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటని గత ఎన్నికల్లో తాము చేసిన కొన్ని తప్పులు వల్ల ఓడిపోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, తెలుగు యువత నాయకులు ధీరజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన అమానుషం

గాంధీ విగ్రహం ఎదుట జేపీసీ నిరసన

కొవ్వొత్తుల నిరసన చేస్తున్న క్రిస్టియన్, ముస్లీమ్ జేపీసీ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం భారతదేశం సిగ్గుపడే విషమంటూ ఏపీ సమైఖ్య పరిరక్షణ సంఘం నేతృత్వంలో క్రిష్టి యన్, ముస్లీమ్ మైనార్టీలు మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. అనంతరం కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. మణిపూర్ ఘటనపై దేశ ప్రధాని వెంటనే స్పందించాలని జేపీసీ నా యకులు డిమాండ్ చేశారు. దోషులను బహిరంగంగా ఉరితీయాలని కోరారు. ఈ సందర్భంగా జేపీసీ నాయకులు ఫిదోస్, అప్జల్‌ఖాన్, అల్తాఫ్, శ్యాముల్‌బాబు, జిలా నిలు మాట్లాడుతూ సమైఖ్య భారత దేశంలో ఇలాంటి సంఘటనపై దేశం యావత్తు సిగ్గుపడుతోందన్నారు. బిజేపి అధికారంలోకి వచ్చాక మహిళలు, ముస్లిమ్, క్రిష్టియన్ మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే తరహాలో బిజేపి కాసాయి మూకలు రెచ్చపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేపిసి నాయకులు రాజ్‌కుమార్, మునస్వామి, ముక్తర్ అహ్మద్‌లతో పాలు పెద్ద సంఖ్యలో క్రిస్టియన్, ముస్లీమ్ మైనార్టీ యువకులు పెద్దసంఖ్యలో పాల్గొ న్నారు. మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా జేపిసి చేపట్టిన నిరసన కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కేంద్రం లోని బిజేపి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మతరాజ్యం పేరుతో అల్లర్లు సృష్టిస్తోంద న్నారు. అన్ని మతాలు, కులాలు సమానంగా గౌరవించే భారతదేశంలో మతకల్లోలం సృష్టిస్తున్న బీజేపీ దాడులను సమైక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధమా?

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటే గౌడ

ప్రజాశక్తి-పలమనేరు: నియోజకవర్గంలోని కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా జరి గిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు రావాలని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డిపై ఎమ్మెల్యే వెంకటే గౌడ ధ్వజమెత్తారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో గడపగడపకు మీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం వి.కోటలో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తూ వైసిపి ప్రభుత్వంపై పలు ఆసక్తికరమైన, ఘాటైన వ్యాఖ్యలపై వాడివేడిగా తనదైన శైలిలో స్పందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 35 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ మంత్రి పలమనేరుకు ఎమ్మెల్యేగా 15 సంవత్సరాలు ఉండి ఈ ప్రాంతంలో ఎటు వంటి అభివృద్ధి పనులు చేశాం, నా హయాంలో గత మూడు సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివద్ధి పనులు చేశామో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీని ప్రజలు గుర్తించలేదని అక్కసుతో కులాల మధ్య ప్రాంతాల మధ్య మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపు గడుపుకోవడానికి ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. ముస్లిం మైనారిటీలు వైసీపీకి మద్దతుగా ఉన్నారనే అక్కసుతో లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకోమన్నారు. 35 సంవత్సరాల రాజకీయ అనుభవనం ఉన్న వ్యక్తిగా మీరు నియోజకవర్గానికి మీరు చేయని అభివద్ధిని, సంక్షేమాన్ని నాకు ప్రజలు ఇచ్చిన మొదటి అవకాశంలోనే చేశానన్నారు. వి.కోటకు సంబంధించిన షాదీ మహల్, మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ గురించి కూడా సీఎంతో మాట్లాడి పనులు ప్రారం భిస్తాం అని చెప్పారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ముదరం దొడ్డి పంచాయతీ నడ పే పల్లెలో ఎంపీ యూఎస్ ఉర్దూ పాఠశాలకు రూ.55 లక్షలు ముదరం దొడ్డి జడ్పీ హెచ్ఎస్‌కు రూ.1.29 కోట్లు నాడు నేడు పనుల ద్వారా అభివద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అవన్నీ ముస్లిం మైనారిటీ వర్గానికి చేపట్టినట్లు కాదా.. అని ప్రశ్నిం చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కిరణ్ కుమార్, వైసీపీ మండల కన్వీనర్ ఎస్‌కేఎస్ జాఫర్, వైసిపి కౌన్సిలర్లు మురళీకష్ణ, శ్యామ్ సుందర్, కోదండరామయ్య పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న శాసనసభ్యులు వెంకటే గౌడ

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని తాళప్పలి, చిన్నూరు గ్రామాలలో రూ.80 లక్షలతో నిర్మించిన రెండు గ్రామ సచివాలయ భవనాలను మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శాసనసభ్యులు వెంకటే గౌడ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజల గడప వద్దకే పాలన వస్తోందని, వైసీపీ పాలనలో నవశకానికి నాంది పలుకుతూ ప్రభుత్వ పథకాలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, నిష్పక్షపాతంగా, అవినీతిరహితంగా గ్రామ, వార్డు సచివాలయాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ గ్రామ వాలంటీర్లు వారికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వర్సిటీ బోధనా సిబ్బంది మంగళవారం పాలాభిషేకం చేశారు. రాష్ట్ర వర్సిటీల్లోని అధ్యాపకులకు రిటైర్‌మెంట్ వయస్సు 62 నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జీవో నెం.39 విడుదల చేయడంపై వర్సిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, బోధనా సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ వర్సిటీ మెయిన్ గేటు ఎదుట 'థ్యాంక్యూ సీఎం సార్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాల, పూలాభిషేకం చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ వర్సిటీల్లోని అధ్యాపకులకు మూడేళ్ళ పాటు పదవీ విరమణ వయస్సు పెంచడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. సిపిఎస్ రద్దు చేసి జిపిఎస్‌ను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు. అనంతరం వర్సిటీ బోధనా సిబ్బంది కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలను చల్లి థ్యాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వర్సిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళల అభివృద్ధి

డ్యాన్స్ చేస్తున్న డాక్టర్ థామస్, నాయకులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. మంగళవారం టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన మహా శక్తి పథకాన్ని ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు అధ్యక్షతన, చిత్తూరు జిల్లా తెలుగు మహిళా పార్లమెంట్ అధ్యక్షురాలు కార్జాల అరుణ ఆధ్వర్యంలో మండలంలోని క్షీరసముద్రం పంచాయతీ క్షీరసముద్రం గ్రామంలో నిర్వహించారు. మహాశక్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ థామస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఈ కార్యక్రమంలో భాగంగా సైకో పోవాలి, సైకిల్ రావాలని పాటకి ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. ముందుగా గ్రామంలో గ్రామ దేవతకి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహాశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గంధమనేని రాజశేఖర్ నాయుడు, గంధమనేని నరేష్, చిట్టిబాబు నాయుడు, మాధవ నాయుడు, బాబు నాయుడు, కేఎం రవి నాయుడు, బాలాజీ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు పర్యటనను అడ్డుకుంటాం

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-పుంగనూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పుంగనూరు పర్యటనను అడ్డుకుంటామని మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్, వైసిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి అన్నారు. మంగళవార స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వైసిపి నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు పుంగనూరు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. రైతుల శ్రేయస్సు దష్ట్యా తాగు, సాగునీరు కోసం ప్రాజెక్టు నిర్మాణం చేపడితే వాటిని చంద్రబాబు నాయుడు, వారి బంధువులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం జరిగిందని దీంతో జరిగే అభివద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. కావున ఈ పర్యటనను పుంగనూరు వైసిపి ఆధ్వర్యంలో అడ్డుకుంటామన్నారు. పుంగనూరు పర్యటన చంద్రబాబు చేపట్టాలంటే ప్రాజెక్టులపై కోర్టుకెళ్ళిన స్టే లు నిలుపుదల చేస్తేనే అనుమతిస్తామన్నారు. లేదంటే పుంగనూరులోకి అడుగు కూడా పెట్టనివ్వమని హెచ్చరికలు చేశారు. సమావేశంలో జానపద కళల అభివద్ధి ఛైర్మన్ నాగభూషణం, మూడ ఛైర్మన్ ఎన్.వెంకట్ రెడ్డి యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ భాష, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, జిల్లా వర్క్ బోర్డ్ ఛైర్మన్ అమ్ము, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పక్రుద్దీన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు పర్యటన విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 4న పుంగనూరు మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ నలు మూలల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘం నేత శ్రీకాంత్, రాజంపేట తెలుగు యువత నేత ఆసురి బాలాజీ, మాధవ రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ ప్రజల బాగు కోరే ప్రభుత్వం

ప్రజాశక్తి-నగరి: ఇది ప్రజల బాగు కోరే ప్రభుత్వం అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె పర్యటించారు. స్థానికులు బాణా సంచా పేలుళ్ల నడుమ గజమాలలు, దుశ్శాలువాలతో హారతులు పట్టి ఆమెను ఆహ్వానించారు. మండల స్థాయి అధికారులతో కలిసి ప్రతి గడపకు పర్యటించిన ఆమె నాలుగేళ్ళలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని నివాసితులకు వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న కాలంలో ఈ సంక్షేమం, అభివద్ధి ఇలాగే కొనసాగేందుకు, మరింత మేలును చేకూర్చేందుకు ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సగటున రూ.2 లక్షలకు పైగా లబ్ది చేకూర్చారని, ఇది ప్రతిపక్షాలకు కంటగింపుగా ఉందన్నారు. ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని మేలు చేసిన వారిని గుర్తుంచుకుంటే అభివదికి బాటలు వేసినవారం అవుతామన్నారు. కరోనా

లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న రోజా

లాంటి కష్టకాలాన్ని అధిగమించి పేదల జీవితాలు సాఫీగా సాగిపోవడానికి ప్రభుత్వం అందించిన చేయూతను గుర్తుంచుకోవాలని మనవి చేశారు. టీడీపీ నాయకులకు అధికారదాహం తప్ప ప్రజాశ్రేయస్సు పట్టదన్నారు. పద్నాలుగేళ్లు పాలించిన ఆ పార్టీ ప్రజలకు ఏం మేలు చేసిందో ఆలోచించాలన్నారు. అనంతరం ప్రజలు చెప్పిన సమస్యలను ఆమె శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌ఛైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ పార్టీ కన్వీనర్ బీఆర్వీ అయ్యప్పన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైస్‌సర్పంచ్ కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి

గుండెపోటుతో అకస్మాత్తుగా మతిచెందిన వైసీపీ నాయకుడు, వైస్ సర్పంచ్ వెంకటేష్ మృతదేహానికి మంత్రి ఆర్కే రోజా మంగళవారం నివాళులర్పించారు. ఉదయం వెంకటేశ్ స్వగృహం వద్ద అతని మృతదేహంపై పూలదండలను ఉంచిన ఆమె కన్నీటి పర్యంతమైన మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. తండ్రి కోసం విలపిస్తున్న చిన్నారులను చూసి ఆమెకూడా కళ్లు చెమర్చారు. పార్టీ తరపున అండగా ఉంటామంటూ వారికి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎంపీపీ భార్గవి, ఆర్బీకే ఛైర్మన్ బుజ్జిరెడ్డి, మున్సిపల్, మండల నాయకులు పాల్గొన్నారు.

చదువు కోసం పోరాడు: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: చదువు కోసం పోరాడు అని జిల్లా ఎస్ఎఫ్ఐ కన్వీనర్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభించి ఒక నెల పూర్తి అవుతున్నా విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేవని, కళాశాలలో అధ్యాపకులు లేకుండా చదువు ఎలా నేర్చుకోవాలో తెలియక విద్యార్థులు తికమక పడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 474 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ గురుకుల మోడల్ కళాశాలలు ఉన్నాయని వీటిలో లక్షలాదిమంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. 210 కళాశాలలకు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ద్వారానే కళాశాలలు నడుస్తున్నాయని, ఇంటర్మీడియట్ విద్య ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమైన విద్య అని, కానీ ఇంటర్‌కు సబ్జెక్టు పరంగా అధ్యాపకులు లేక సిలబస్ తూతూ మంత్రంగా నడుస్తోందన్నారు. 2500 మంది అధ్యాపకుల ఖాళీలు ఉన్నాయని, గతంలో కళాశాల రాష్ట్రవ్యాప్తంగా 23% ఉత్తీర్ణత సాధించడం అందుకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది లక్షల మంది విద్యార్థులు విద్య ను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వ కళాశాలలో మూడు లక్షలకు పైగా

విద్యార్థులు అరకొర వసతులతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. గతంలో ఇంటర్మీడియట్ విద్యకు రూ.5 వేల ఫీజు ఉండేదని, ప్రస్తుతం ఫీజులు నియంత్రించ లేక పాఠశాల విద్యార్థులు అధిక ఫీజులు చెల్లిస్తున్నారని, అమ్మ ఒడి పేరుతో విద్యార్థులకు రావలసిన స్కాలర్ షిప్పులను ఎగ్గొట్టారని, దీనంతటికీ పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ ముందుంటుందని ప్రతి కళాశాలలో కమిటీలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతున్న విద్యా వ్యతిరేక కార్యకలాపాలను నిలదీయాల్సిన పని ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ లీడర్లు గంగరాజు, సురేంద్ర, రైతు సంఘ జిల్లా అధ్యక్షులు శంకరన్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం: వైద్యాధికారులు నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని డీసీహెచ్ఎస్ ఎస్వో డీసీకే నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీహెచసీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీహెచ్ఎస్ ఎస్వో మాట్లాడుతూ ఆస్పత్రి ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మెడిసిన్ నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పాము, కుక్క కాటుకు సంబంధిచిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రోగుల పట్ల స్నేహభావంతో వైద్యం అందించాలని, బోర్డులో సామాజిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉండాలని పక్కన ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం(పీహెచ్సీ) తొలగించాలని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ భాగ్యలక్ష్మిని ఆదేశించారు. అలాగే నేటి నుంచి వైద్యాధికారులు రాత్రి పూట కూడా విధుల్లో ఉండాలని, ఫిర్యాదులు ఏవైనా వస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హాజరు పట్టికలో పీ బదులుగా పూర్తి సంతకం చేయాలని సూచించారు. అలాగే రోజువారి ఓపి వివరాలను అడిగి తెలసుకుని ఇకపై ఓపీ సంఖ్య పెంచేలా వైద్యం అందించాలని, రోడ్డు ప్రమాదాలు జరిగి నప్పుడు 108 వాహనం ఆక్సిజన్ పాటు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం పలువురు

వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ ఎస్వో

వైద్యాధికారులు మాట్లాడుతూ రాత్రుల్లో విధులు నిర్వహించడానికి సరైన వసతులు లేవని, పాముల బెడద ఉందని డీసీహెచ్ఎస్ దష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆస్పత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించారు. సిబ్బంది విధి నిర్వాహణలో సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే ఆస్పత్రి ఆవరణంలో నిర్మాణం చేపడుతున్న 50 పడకల ఆస్పత్రి నిర్మాణం పనులను పరిశీలించారు. ఎంపీపీ లతబాలాజీ, వైద్యాధికారులు మురళీ, మీనాక్షి, స్మతిభాగ్యం, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-సోమల: ఆగస్టు నెల 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేసి తల్లిపాల వల్ల పిల్లలకు కలిగే లాభాలను ప్రతి ఒక్క తల్లికి వివరించాలని వైద్యులు తెలిపారు. మంగళవారం సదుం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆశా డే కార్యక్రమాన్ని చెరుకు వారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని గిరీష రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు మొదటి టీకా అని, తల్లిపాలు పుట్టిన ప్రతి బిడ్డకు తాపించడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి కాన్పు కచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగే విధంగా ఆశా కార్యకర్తలు చొరవ తీసుకోవాలని తెలిపారు. సురక్షిత కాన్పుకు ప్రభుత్వ ఆసుపత్రి సురక్షితమని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు పుష్పకుమారి, అనూరాధ, ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది ఉదయ భాస్కర్, నీలకంఠ, భాగ్యలక్ష్మి, జానకి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదమరి: దేశంలో 2023 వ సంవత్సరం నాటికి వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోని వారంటూ ఉండరాదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి రాజు అన్నారు. మంగళవారం 100 శాతం వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలుపై యాదమరి

యాదమరి: మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అవగాహన కల్పించారు.

శాంతిపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న పథకాలు, యాప్ లపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గణాంకాల అధికారి జార్జ్ అన్నారు. మంగళవారం శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి వంశీ క్రిష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఆశాడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో ఆరోగ్య విద్యా వేత్త గుణశేఖర్, డిపిఎంఒ కష్ణ, సిహెచ్ఒ లతీఫ్ ఖాన్, సూపర్ వైజర్లు కోదండ పాణి, శశికళ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

శ్రీ కాలభైరేశ్వర స్వామికి విశేష పూజలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కుప్పనపల్లి శివారులో వెలిసిన శ్రీ కాలభైరేశ్వర స్వామికి అధికమాసం పౌర్ణమి సందర్భంగా మంగళవారం అర్చకులు మురళీధర్ ఆచార్యులు స్వామివారికి పంచామృత అభిషేకము నిర్వహించి, సుగంధ పుష్పాలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి కుప్పనపల్లి గ్రామస్తులు, కర్ణాటక రాష్ట్ర భక్తులు అనేక మంది పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయదారులుగా రఘుపతి, కష్ణప్ప, బైరప్ప మోహన్ బాబు, రమణప్ప వ్యవహరించారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు మండలం 12వ వార్డు కన్నికాపురం గ్రామం మరియు జానపద వృత్తి కళాకారుల సంఘం చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ ఆధ్వర్యంలో అరుణాచలం గిరి ప్రదక్షణ భక్తులకు అన్నదాన కార్యక్రమం పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేశారు.

రామ్మూర్తికి డాక్టరేట్

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని మదర్ థెరిసా కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఈసీఈ విభాగం హెచ్ఓడీగా ఉన్న ఎల్ రామ్మూర్తికి కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు మంగళవారం తెలియజేశారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ రామ్మూర్తి ఎస్వీ యూనివర్సిటీలో వి వరదరాజన్ పర్యవేక్షణలో ఎన్ఎఫ్ ఎఫ్షిఎంట్ ఎల్గోరిజం ఈవెంట్ కాంటాక్ట్ ఆఫ్ ఇమేజెస్ కార్పెట్ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మూర్తిని కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఘనంగా బాలాజీ నాయుడు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని క్షీరసముద్రం గ్రామంలో మంగళవారం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్, మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో టిడిపి మండల రైతు ప్రధాన కార్యదర్శి బోడిపాటి బాలాజీ నాయుడు భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పొన్న దామోదర్, గంధమనేని రాజశేఖర్ నాయుడు, గంధమనేని నరేష్, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, బలగాల బాబునాయుడు, కామసాని నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని 13 సచివాలయాల పరిధిలో గత నెలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 5482 ధ్రువపత్రాలను ఉచితంగా పంపిణీ చేసినట్టు ఎంపీడీవో నాగరాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ 13 సచివాలయాల పరిధిలో 6023 మంది పలు రకాల ధ్రువపత్రాలు అవసరం అంటూ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, వీటిలో అన్నిటిని పరిశీలించి 5482 ధ్రువపత్రాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని తగ్గువారిపల్లి వార్డు సభ్యులు సురేంద్ర మంగళవారం తహశీల్దార్ బెన్‌రాజ్, ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీలో దినసరి కూలీలు అధిక మొత్తంలో ఉన్నారని, వీరికి గత ప్రభుత్వాలు ఇల్లు మంజూరు చేయలేదని, ఎన్నో ఏళ్లుగా దినసరి కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాలు మారినా వీరి తలరాతలు మారలేదని తెలిపారు. పంచాయతీలో దాదాపు 200 మంది అర్హత కలవారు ఉన్నారని, ఇకనైనా అధికారులు స్పందించి వీరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు స్థలాలను చూపాలని కోరారు. కార్యక్రమంలో రఘు, రఘుపతిరాజు, వెంకటేశులు, బాబు పాల్గొన్నారు.

సీఐకి ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి-చౌడేపల్లి: పుంగనూరు రూరల్ సిఐ మధుసూదన్ రెడ్డి బదిలీపై రైల్వే కోడూరుకు వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి మాట్లాడుతూ సీఐ మధుసూదన్ రెడ్డి విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది, శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారన్నారు. అనంతరం సిఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ప్రజలతో స్నేహంగా మెలగాలని అన్నారు. ఆరోగ్యం కోసం శారీరక వ్యాయామం కచ్చితంగా అవసరమన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డిలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో తనకు సహకరించిన పోలీసు సిబ్బందికి ప్రజా ప్రతినిధులకు కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామమూర్తి, పుంగనూరు నాయకులు వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, మాజీ జడ్పిటిసి రుక్మిణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఎస్ నడింపల్లి పంచాయతీ కరకమంద గ్రామంలో కొలుపు సందర్భంగా ఎల్లమ్మ తల్లి దేవతకు మంగళవార గ్రామ సమీపంలోని సత్రం వద్ద ప్రత్యేక అలంకరణల అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి గ్రామస్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి ఏడాది కొలుపు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం, రాత్రి మొత్తం అమ్మవారి ఊరేగింపు కత్తి సాములు భక్తుల కోలాహలం నడుమ జరుపుతారు. మరుసటి రోజు సిద్ధ పూజలు నిర్వహించి కొలుపు పండుగను నియమ నిష్టలతో చేయడం జరుగుతుంది. గ్రామం విద్యుత్ దీపాల అలంకరణతో నిండిపోయింది.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



వైసీపీ నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్న నాయకులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ థామస్ రాకతో టీడీపీ కార్యకర్తల్లో కొత్త జోష్ మొదలైంది. మంగళవారం మండలంలోని క్షీరసముద్రం గ్రామపంచాయతీలోని క్షీరసముద్రం గ్రామంలో వైసిపి సీనియర్ నాయకుడు ఆంజనేయ, డాల్విన్, అంబురాజ్ తదితరులు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ థామస్ టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నేతల నివాళులు

నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వీరకనెల్లూరు పంచాయతీ టిడిపి కార్యకర్త దొరస్వామి(86) అనారోగ్యం కారణంగా సోమవారం మరణించారు. ఈ విషయం తెలుసుకుని మంగళవారం దొరస్వామి మృతదేహానికి పలువురు టిడిపి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి పాచిగుంట మనోహర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

దేశమ్మ దేవాలయంలో కిక్కిరిసిన భక్తులు

భక్తులకు అన్నదానం చేస్తున్న దాతలు

ప్రజాశక్తి-నగరి: ఆడి నెల మంగళవారం నేత్ర దేవత దేశమ్మకు ప్రత్యేకం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఆలయానికి విచ్చేసిన భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందున్న అమ్మవారి పాదుకల వద్ద పొంగళ్లు ఉంచి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులను నియంత్రించడానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థం కళ్లలో చల్లుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వేణుబాబు, ఈవో మునికృష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌన్సిలర్ దయానిధి, లోకనాథం, సేడు తదితర భక్తులు ఆలయానికి విచ్చేసిన వారికి అన్నదానం చేశారు.

నాటు సారా స్వాధీనం

అరెస్ట్ చేసినవారిని చూపుతున్న పోలీసులు

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం నెల్లిమంద పంచాయతీ బురుజు పల్లి గ్రామానికి చెందిన చిన్నోడమ్మ, విజయశాంతి ఇరువురు గాండ్ల పల్లె వంక వద్ద నాటు సారా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై వెంకట నరసింహులు తన సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేసి, వారి వద్ద నుండి 120 ప్యాకెట్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పుంగనూరు కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

గరుడ వాహనంపై దర్శనమిచ్చిన నారాయణుడు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: వేపంజేరి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణుడు గరుడ వాహనంపై అధిరోహించగా పలువురు భక్తులు మంగళవారం దర్శించుకున్నారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో లక్ష్మీనారాయణులకు అర్చకులు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆస్థాన మండపంలో సుదర్శన హోమం పూజలు చేశారు. ఆలయంలో సాయంత్రం గరుడ వాహనంపై నారాయణుని విగ్రహాన్ని అధిష్టించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశులురెడ్డి , పలువురు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎంఈవో ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల వర్క్ బుక్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ-2

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలుపాఠశాలలను ఎంఈఓ -2 శివరత్నమ్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పాఠశాలల్లో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల పరిశుభ్రతను మంగళవారం పరిశీలించారు. గట్టువారి పల్లి, నంజంపేట, సరస్వతీపురం, కమ్మపల్లి, 81 చిన్న ఉప్పరపల్లి, శీలం వారి పల్లి, తంగేళిమిట్ట ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల వర్క్ బుక్‌లను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలను అందజేశారు. పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి చికిత్సను నమోదుచేయండి

ప్రజాశక్తి-నగరి: ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి చికిత్సను ఆరోగ్యశ్రీలో నమోదుచేయండని డీసీహెచ్ఎస్ బీసీకే నాయక్ అన్నారు. మంగళవారం ఏరియా ఆస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రతి వార్డులోను పర్యటించి పేషంట్లను వైద్యసేవలు అందుతున్న తీరుపై ఆరాతీశారు. ల్యాబ్, ఆక్సిజన్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఆస్పత్రిలో పారిశుద్యం ఉన్నతీరుపై ప్రత్యేక పరిశీలన చేపట్టారు. అనంతరం వైద్యులతో ఆయన సమావేశమయ్యారు. ఆస్పత్రిలో చేపడుతున్న వైద్యసేవలు, శస్త్రచికిత్సలు, కాన్పులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే పేషంట్లను అన్ని వేళల్లోను వైద్యం అందుబాటులో ఉండాలని ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి, ఆర్ఎంవో ఆర్‌వీ మంజుల, ఫార్మసీ సూపర్‌వైజర్ ఏవీ ప్రసాద్, వైద్యులు రాజశేఖర్, కార్తిక్, ఉష, ప్రవీణ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజరత్నం, ఆఫీస్ సూపరింటెండెంట్ సందీప్, హెడ్‌నర్స్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.